

వికారాబాద్ ఆగస్టు 16.. రక్షాబంధన్ పురస్కరించుకొని ఓం శాంతి ఆధ్వర్యంలో గురు వారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి బ్రహ్మకుమారి సభ్యులు రాఖీ కట్టారు. రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రెటరీ చాంద్ పాషా సంతోషం వ్యక్తం చేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



బొంరాస్‌పేట: ఆగస్టు 16: మండలంలోని తుంకిమెట్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి శుక్రవారం బోరు వేశారు. గ్రామంలో రెండు ట్యాంకులు ఉన్నా మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగుతున్నది. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సీఎం రేవంత్ రెడ్డి గ్రామానికి బోరు మంజూరు చేశారు. శుక్రవారం బోరు డ్రిల్ చేశారు. బోరు వేయడంతో గ్రామంలో తాగునీటి సమస్య పరి ష్కారమైందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. బోరు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ నాయ కులు బాలరాజ్ గౌడ్, హనీఫ్, గోవర్ధన్, అంజిల్ రెడ్డి, వెంకటయ్య సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు



మర్పల్లి ఆగస్టు 16: ఉత్తమ టైపిస్టుగా ఎంపికైన వెంకటేశ్‌ను మండల పరిషత్ అధికారులు అభి నందిస్తూ ఘనంగా సన్మానించారు.78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సమక్షంలో ఉత్తమ టైపిస్టుగా ఎన్నికైన వెంకటేశ్‌ను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్‌బాబు, ఎంపీవో సోమలింగం, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.



వికారాబాద్ ఆగస్టు 16..ఉమ్రా ( UMRA) యునైటెడ్ ముస్లిం రైట్స్ అసోసియేషన్ ఐక్య ముస్లిం హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడిగా వికారాబాద్ కు చెందిన ఎం.డి. యాసీన్ ఎన్నికయ్యారు. గురువారం హైదరాబాద్ లోని కుత్బుల్లాపూర్ జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం. డి. ఇంతియాజ్, సంయుక్త కార్యదర్శి షేక్ గౌస్ పాష, సమన్వయ కర్త షేక్ మౌలాలి, సహ అధ్యక్షుడు ఎం.డి. హబీబ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ విభాగం అధ్యక్షుడు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇరానీ గ్యాంగ్ సూడో పోలీస్ అరెస్ట్

సిటీబ్యూరో, ఆగస్టు 16 (నమస్తే తెలంగాణ): పోలీస్‌నంటూ అమాయకులను బెదిరిస్తూ దొంగతనాలు, దోపిడీలకు పాల్పడుతున్న ఇరానీ గ్యాంగ్ సభ్యుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. డీసీపీ సుదీంద్ర కథనం ప్రకారం.. కర్ణాటక, బీదర్‌లోని ఇరానీ గల్లీకి చెందిన జఫర్ అలీ అలియాస్ లంబు పాత నేరస్తుడు. హైదరాబాద్‌లో వ్యాపారాలు ఎక్కువ జరిగే ప్రాంతాల్లో తిరుగుతుంటాడు. ఒంటరిగా డబ్బులతో వెళ్లే వారిని ఆపి తాను పోలీసునంటూ చెప్పుకుంటాడు. నకిలీ ఐడీ కార్డును చూపిస్తూ తనిఖీ చేయాలంటూ బెదిరించి సదరు వ్యక్తుల వద్ద ఉన్నకాడికి దోచేస్తాడు. ఇలా బేగంబజార్, సుల్తాన్‌బజార్, కుల్సుంపురా, లంగర్‌హౌస్ ప్రాంతాల్లో పలువురిని మోసం చేయడంతో సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడు ఇరానీ గ్యాంగ్ సభ్యుడని గుర్తించి పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుంచి రూ. 95 వేల నగదు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన పోలీస్ నకిలీ ఐడీ కార్డు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

## బంగ్లాదేశ్ లో దాడులకు నిరసనగా ర్యాలీలు

కులకచర్ల, ఆగస్టు 16: బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా మండల పరిధిలోని చెల్లాపూర్ గ్రామంలో హిందువుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ తీశారు. హిందువులపై దాడులను అరికట్టాలని హిందువులకు రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవే దిక నాయకులు, యువ కులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలావుండగా శనివారం కులకచర్ల మండల కేంద్రంలో స్వచ్ఛంద బంద్ నిర్వహిస్తున్నట్లు కులకచర్ల హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కులకచర్ల గ్రామ పంచాయతీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి శాంతియుత ర్యాలీ తీయనున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్ లో నెలకొన్న హింసాత్మక పరిస్థితులు, హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ స్వచ్ఛంద బంద్ కు పిలుపు నిస్తున్నట్లు తెలిపారు.

# ఇచ్చి న హామీలు అమలు చేస్తాం



అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, ఆగస్టు 16: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను యుద్ధ ప్రాతిపదికన అమలు చేస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా మంజూరైన పలు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ. 8.80 కోట్ల ఉత్తర్వుల కాపీలను ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి ప్రజా ప్రతినిధులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. ఓట్లు వేసి గెలిపించిన తాండూరు ప్రజల రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. కాంట్రాక్టర్లు నాణ్యమైన పనులు చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు కూడా పనులు వెంటనే పూర్తి అయ్యే విధంగా కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

## భారీగా వర్షం..

బంట్వారం, (కోట్‌పల్లి) ఆగస్టు 16: కోట్‌పల్లి మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో కాలనీలు జలమయమయ్యాయి. సరైన మురికి కాలువల నిర్వహణ లేకపోవడంతో నీరం తా ఇండ్లలోకి వచ్చింది. దీంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యా రు. కొన్ని రోజుల క్రితం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించిన, మురుగు కాలువల నిర్వహణను అధికారులు పట్టించుకోలేదు. స్థానికంగా ఉండాల్సిన కార్యదర్శి గత కొన్ని రోజుల క్రితం సస్పెండ్ కావడంతో అదనపు బాధ్యతలు రాంపూర్ కార్యదర్శి ప్రశాంత్ కు అప్పజెప్పారు. ఇప్పటికైనా ఇన్‌చార్జి ఎంపీడీవో డానియల్ వెంటనే తగిన చర్యలు తీసుకొని మురుగు కాలువల నిర్వహణపై చర్యలు తీసుకోవాలని కుమ్మరి గల్లి కాలనీవాసులు కోరుతున్నారు. కాగా కురిసిన వర్షం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



మండల కేంద్రంలోని కుమ్మరిగల్లిలో పొంగి ప్రవహిస్తున్న వరద నీరు



## వైభవంగా వరలక్ష్మీవత్రం

న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ: శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రతం చేయడం ఆనవాయితీ. వికారాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో, శివరాం నగర్ కాలనీలోని సంతోషిమాత ఆలయంలో, ఆయా ఆల యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో వ్రతాలు పూజలు చేశారు. ఆలయాల్లో పూజారులు మంత్రోచ్ఛారణలతో అమ్మవారికి పూజలు చేశారు.

## 64 చోరీ కేసుల్లో మోస్ట్‌వాంటెడ్ అరెస్టు

**రూ.25 లక్షల సొత్తు స్వాధీనం**

**చందానగర్ పరిధిలో ఘటన**

**వివరాలు వెల్లడించిన డీసీపీ వినీత్**



చోరీ సొత్తును పరిశీలిస్తున్న మాదాపూర్ డీసీపీ జి.వినీత్ ఇతర పోలీసు అధికారులు

శేరిలింగంపల్లి, ఆగస్టు 16: తాళం వేసి ఉన్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని చందానగర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.25 లక్షలు విలువజేసే 25 తులాల బం గారం, 400 గ్రాముల వెండి ఆభరణాలు, 2 ద్విచక్రవాహనాలు, రూ.29,750 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని కార్యాలయంలో మాదాపూర్ డీసీపీ జి.వినీత్ కేసు వివరాలను వెల్లడించారు. కర్ణాటకకు చెందిన దార్ల నెహేమియా అలియాస్ బ్రూస్లీ (27) పాత నేరస్తుడు. మేడ్చల్‌లో నివాసముంటు సులభంగా డబ్బు సంపాదన కోసం దొంగతనాలను వృత్తిగా ఎంచుకున్నాడు. తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకొని పగటిపూట రెక్కీ నిర్వహించి.. రాత్రి సమయంలో చోరీలకు పాల్పడుతున్నాడు. గతంలో 53 చోరీలకు పాల్పడి పదిసార్లు అరెస్టయి.. జైలుకు వెళ్లివచ్చాడు. గత మే 2న జైలు నుంచి విడుదలైన నెహేమియా మరో 11 చోరీలు చేశాడు. అదే క్రమంలో చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గౌతమినగర్‌లో నివాసముండే బీహెచ్‌ఈఎల్ రిటైర్డ్ ఉద్యోగి వెంకటేశ్వరరావు ఇంట్లో ఈ నెల 10న చోరీకి పాల్పడ్డాడు. వెంకటేశ్వరరావు తన కుటుంబసభ్యులను ఎయిర్‌పోర్టుకు తీసుకెళ్లిన సమయంలో నెహేమియా మేడ్చల్‌కు చెందిన తన స్నేహితులు నగేశ్‌తో పాటు మరో వ్యక్తితో కలిసి ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. 11వ తేదీ ఉదయం 4 గంటలకు ఇంటికి వచ్చిన వెంకటేశ్వరరావు చోరీ జరిగిన విషయాన్ని గుర్తించి చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులు నెహేమియా, నగేశ్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.25 లక్షలు విలువైన 25 తులాల బంగారు, 400 గ్రాముల వెండి ఆభరణాలు, రెండు ద్విచక్రవాహనాలు, రూ.29,750 నగదును పోలీసు స్వాధీనం చేసుకున్నారు.

### 64 కేసుల్లో నిందితుడు...

చోరీ కేసులో పట్టుబడ్డ ప్రధాన నిందితుడు నెహేమియా మొత్తం 64 కేసుల్లో నిందితుడని మాదాపూర్ డీసీపీ వినీత్ పేర్కొన్నారు. సైబరాబాద్ పరిధిలో 17, హైదరాబాద్ 12, రాచకొండ 6, కర్ణాటకలో 7, ఆంధ్రప్రదేశ్‌లో 9, సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లాడని డీసీపీ తెలిపారు జైలు నుంచి విడుదలైన తర్వాత 3 నెలల వ్యవధిలోనే మరో 11 చోరీలు చేశాడని, మూడు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక పోలీసులకు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని తెలిపారు. నెహేమియాపై సైబరాబాద్‌లో పీడీ యాక్టు నమోదు చేయనున్నట్లు డీసీపీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాదాపూర్ ఏడీసీపీ జయరాం, మియాపూర్ ఏసీపీ నర్సింహారావు, ఏసీపీ శ్రీకాంత్, చందానగర్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఏర్పాటుతో హర్షం



మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను కలిసిన కొండపూర్ కుర్దు గ్రామ ప్రజలు

ధారూరు ఆగస్టు 16: మండలంలోని కెరెల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కొండాపూర్ కుర్దు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు జయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## దోమల నివారణకు చర్యలు : మున్సిపల్ కమిషనర్



మందు పిచికారీని పరిశీలిస్తున్న మున్సిపల్ కమినర్ బలరాం నాయక్.

కొడంగల్, ఆగస్టు 16: దోమకాటు వల్లే డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సంభవించే ఆస్కారం ఉందని, కాబట్టి ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమలను అంతం చేసి ఆరోగ్యాలను కాపడుకోవాలని మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డుల్లో ఆయన పర్యటించి పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీరు నిల్వ ఉన్న చోట దోమలు పుట్టే ఆస్కారం ఉంటుందని, దోమలను నివారించుకునేందుకు మురుగునీటిని పారవేయాలని సూచించారు. ఇంట్లోని పూల కుండీలు, నీటి తొట్లు, నిల్వ ఉన్న పనికిరాని వస్తువుల్లో దోమ లార్వా పెరుగుతుందన్నారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా లేకుంటే కూడా కలరా వంటి అంటు వ్యాధులు ప్రబలుతాయని తెలిపారు. ప్రస్తుతం డెంగీ,మలేరియా ప్రభావం అధికంగా ఉందని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి మురుగునీటి నిల్వలను తొలగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా మురుగు ప్రాంతాల్లో మందు పిచికారీ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆంజనేయులుతోపాటు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

### అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తికి దేహశుద్ధి

## పోలీసులకు అప్పగింత

దోమ,ఆగస్టు 16: అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన మండల పరిదిలోని పలుగుతండా గ్రామ పంచాయతీ అనుబంధ తండా అయిన సామనగడ్డతండాలో చోటుచేసుకున్నది. తండా వాసులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సామనగడ్డ తండాలో గురువారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని తండా వాసులు వెంబడించగా పక్కనే ఉన్న ఓ చెట్టుపై ఎక్కి హల్‌చల్ చేయగా తండా వాసులు పట్టుకొని దేహశుద్ధి చేసి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సదరు వ్యక్తికి గాయాలు కావడంతో వైద్యం చేసి వదిలిపెట్టారు. ఈ విషయమై ఏఎస్సై సూర్యనారాయణ చారిని వివరణ కోరగా ఆ వ్యక్తి బీహార్‌కు చెందిన వాడని, మతిస్థిమితం సరిగా లేనివాడన్నారు. ఆయన దగ్గర కత్తులు లేవు, ఎలాంటి చోరీలకు పాల్పడలేదని తెలుపుతూ అతడికి వైద్యం చేయించి ఉన్నతాధికారుల ఆదేశం మేరకు విడిచిపెట్టినట్లు పేర్కొన్నాడు.

## హామీల అమలుపై కాంగ్రెస్ కాలయాపన

మర్పల్లి, ఆగస్టు 16 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెర వేర్చకుండా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాలయాపన చేస్తున్నదని బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి రాచన్న మండిపడ్డారు. గురువారం మండలంలోని కోట్ మర్పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఖరిని ఆయన తప్పుపట్టారు. మండలంలో 50 శాతం కూడా రైతు రుణమాఫీ కాలేదన్నారు.. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. అప్పటి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ.73 లక్షలు నిధులు మంజూరుతో కోట్ మర్పల్లి నుంచి చిట్టెంపల్లి తండా కు వెళ్లే రోడ్డు, కల్వర్టు పనులు చేపట్టామని, మిగిలిన పనులకు ఇంకా రూ.60 లక్షల నిధులు వికారాబాద్ ఎమ్మెల్యే, స్పీకర్ ప్రసాద్ కుమార్ ద్వారా మంజూరు చేయించి పనులు పూర్తి చేయించే విధంగా చూడాలని అన్నారు. బీఆర్‌ఎస్ పై లేనిపోని మాటలు మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**

★ కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

**FARM PLOTS SALE**

★ యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో, స్పాట్ రిజి|| 7780483434.
NT-332574

**KIDNY STONES**

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం|| అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT- 332617

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**In the Court of Hon'ble IV Addl. District and Session Judge Cum I Addl. Family Court, R.R. District At L.B. Nagar.**
**O.S. No. 859 OF 2022**
**Between:**
Mohd. Rafi ...Plaintiff
AND
Katakam Kalamma @ Sale Kalamma & Others ...Defendants
To
**Katakam Ramcharan (D8),** S/o. Late Pentaiah, Aged about 20 years, Occ: Agriculture, R/o. H.No. 14-72, Kesaram Village, Chevella Mandal, R.R. District-501 503.
Whereas the above name Plaintiff filed the above Suit for Specific Performance in respect of the Suit Schedule Property. The Hon'ble Court posted the mater on 19/09/2024 at 10.30 AM for your Appearance before the Hon'ble Court.
Therefore you are directed to appear before the above said Hon'ble Court at 10.30 AM on 19/09/2024 in person or through your counsel duly instructed, failing which the matter will be decided exparte in your absence.
**(By order of the Court)**
Counsel for the Plaintiff
**M/s. A.CHANDRA SHEKAR**
Advocate & Associates
# 14-10-151, Dhoolpet, Hyderabad,
**Cell: 9391301466, 9490664565.**

# నిలిచి ఉన్న బస్సులే టార్గెట్

**ప్రయాణికుల ఆభరణాలు చోరీ • పాత నేరస్తుడిని అరెస్టు చేసిన అఫ్జల్‌గంజ్ పోలీసులు**

సుల్తాన్‌బజార్,ఆగస్టు 16: నిలిచి ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకొని.. ప్రయాణికుల బ్యాగుల్లో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలిస్తున్న ఓ పాత నేరస్తుడిని అఫ్జల్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి పది లక్షల విలువజేసే 15 తులాల బంగారం, 22 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం అఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ డాక్టర్ బి.బాలస్వామి, అదనపు డీసీపీ జె. నర్సయ్య, సుల్తాన్‌బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ లింగేశ్వర్‌రావు, డీఐ మధుకుమార్, డీఎస్‌ఐ రామకిషన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన కంది సంపత్‌రెడ్డి (48) రియల్ ఎస్టేట్ వ్యాపారి. కొంత కాలంగా అల్వాల్, బొల్లారం ప్రాంతంలో భార్యతో కలిసి ఉంటూ.. నిలిచి ఉన్న బస్సుల్లోని ప్రయాణికుల లగేజీ, బ్యాగుల్లో భద్రపరిచిన వెండి, బంగారు ఆభరణాలను దొంగిలిస్తూ.. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్నాడు. గతేడాది ఏడాది కూడా ఇదే తరహా నేరాలు చేశాడని తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ నెల 5న ఎంజీబీఎస్ నుంచి ఆర్టీసీ బస్సులో గోదావరిఖని వెళ్లేందుకు సరితి తన సోదరుడు శ్రీకాంత్‌తో కలిసి వచ్చింది. బస్సులో తన లగేజీ పెట్టి.. సోదరుడితో మాట్లాడేందుకు బస్సు దిగి.. కొద్ది సేపటి తర్వాత తిరిగి బస్సు ఎక్కింది. బస్సులో ప్రయాణించిన ఆమె ఇంటికి చేరుకుంది. ఆ తర్వాత తర్వాత తన బ్యాగును చూసుకోగా.. ఆభరణాలు కనిపించలేదు. సోదరుడితో కలిసి అఫ్జల్‌గంజ్ పీఎస్‌కు వచ్చిన సరిత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న డీఐ మధుకుమార్, డీఎస్‌ఐ రామకిషన్, క్రైం సిబ్బందితో కలిసి ఎంజీబీఎస్‌లోని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. బాధితురాలు ప్రయాణించిన బస్సులో ఉన్న సీసీటీవీ కెమెరాను పరిశీలించగా.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా బస్సు ఎక్కి.. ప్రయాణికురాలు బ్యాగులో దాచిన బంగారు ఆభరణాలను దొంగిలించి, బస్సు దిగి వెళ్లినట్లు గుర్తించారు. పాత నేరస్తుడు సంపత్‌రెడ్డిగా గుర్తించిన పోలీసులు.. అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరం అంగీకరించాడు. మరో రెండు కేసులను ఛేదించిన పోలీసులు.. మూడు కేసుల్లో నిందితుడి వద్దనుంచి సుమారు రూ. 10 లక్షల విలువజేసే 15 తులాల బంగారం, 22 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్, డీఐ, డీఎస్‌ఐ, క్రైం సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో క్రైం సిబ్బంది యాసీన్ షరీఫ్, శ్రీకాంత్, ఎండీ ముజాహిద్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962